ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 18 సంచిక: 364 | ఆదివారం, 31 ఆగస్ట్ 2025 | పేజీలు: 07 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


# చైనాలో మోదీకి ఘన స్వాగతం

- 'వందేమాతరం' నినాదాలతో హోరెత్తిన విమానాశ్రయం
- షాంఘై సదస్సు కోసం చైనాలోని టియాంజిన్‌కు చేరుకున్న ప్రధాని మోదీ
- విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు
- 'వందేమాతరం', 'భారత్ మాతా కీ జై' నినాదాలతో మార్మోగిన పరిసరాలు
- ఆదివారం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో మోదీ భేటీ
- సోమవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో కీలక సమావేశం
- సరిహద్దు ఉద్రిక్తతల తర్వాత జిన్‌పింగ్‌తో భేటీకి పెరిగిన ప్రాధాన్యం



**టోక్యో, ప్రజాస్వరం**

షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు చైనాకు చేరుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఘన స్వాగతం లభించింది. శనివారం సాయంత్రం టియాంజిన్‌లోని బిన్హాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు అక్కడ నివసిస్తున్న ప్రవాస భారతీయులు బ్రహ్మరథం పట్టారు. భారతీయ సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఆయన్ను ఆహ్వానించారు. 'వందేమాతరం', 'భారత్ మాతా ..మిగతా 2లో



# అధికార మార్పిడిలో కమ్యూనిస్టులు కీలకం

- రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరైన ముఖ్యమంత్రి
- మొన్న ప్రభుత్వం దిగిపోవడంలో కమ్యూనిస్టుల పాత్ర ఉందన్న రేవంత్ రెడ్డి
- అధికారంలోకి రావడానికి వారు పెద్దగా సహకరించరని వ్యాఖ్య

**హైదరాబాద్, ప్రజాస్వరం**

ప్రభుత్వాలు దిగిపోవడానికి కమ్యూనిస్టులు బాగా ఉపయోగపడతారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్ర భారతిలో జరిగిన సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఏ ప్రభుత్వం దిగిపోయినా, ఆ ప్రభుత్వం పోవడానికి కమ్యూనిస్టు సోదరులే కారణమని నేను బలంగా నమ్ముతున్నాను. గత ప్రభుత్వం దిగిపోవడంలో వారి పాత్ర ఎంతో ఉంది" అని అన్నారు. అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు పెద్దగా సహకరించకపోయినా, అధికారం నుంచి దించడానికి మాత్రం పూర్తిగా సహకరిస్తారని ఆయన వ్యాఖ్యానించారు. మొన్న జరిగిన అధికార మార్పిడిలో కూడా, అధికారంలో ఉన్న వ్యక్తిని (కేసీఆర్‌ను ఉద్దేశించి) దించడానికి కమ్యూనిస్టు సోదరులు సంపూర్ణంగా సహకరించారని ఆయన పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి గురించి మాట్లాడుతూ, ఆయన తన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలోని ..మిగతా 2లో



## రాహుల్ గాంధీకి నిరసన సెగ

- నల్ల జెండాలు చూపినవారికి మిఠాయిలు పంపిణీ
- ప్రధాని మోదీపై వ్యాఖ్యలకు బీజేపీవైఎం ఆగ్రహం
- ఓట్లు దొంగిలిస్తున్నారంటూ బీజేపీ, ఈసీపై ఆరోపణలు
- 'ఓటర్ అధికార్ యాత్ర'లో రాహుల్ కీలక వ్యాఖ్యలు

02



## కాంగ్రెస్ కొత్త వ్యూహం

- ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజహరుద్దీన్‌లు
- తెలంగాణ కేబినెట్ ఆమోదం
- గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఇద్దరి పేర్లు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో అజహరుద్దీన్‌కు ఎమ్మెల్సీ పదవి
- ఎమ్మెల్సీ రేసు నుంచి అమీర్ అలీఖాన్‌ను తప్పించిన కాంగ్రెస్ హైకమాండ్

02

## పీసీ ఘోష్ కాదు.. అది పీసీసీ ఘోష్ కమిషన్

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఎరువుల సంక్షోభంపై గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన
- ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు
- కనీసం 15 రోజులపాటు అసెంబ్లీని నడపాలని డిమాండ్
- కాళేశ్వరం సహా అన్ని అంశాలపై చర్చకు సిద్ధమని ప్రకటన
- రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపణ

02



## గోపీనాథ్ నాకు ఆత్మీయుడు: రేవంత్ రెడ్డి

- ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి శాసనసభ సంతాపం
- నివాళులర్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి భావోద్వేగ ప్రసంగం
- క్లాస్‌గా కనిపించే మాస్ లీడర్ అంటూ కొనియాడిన సీఎం

02





03

## అసెంబ్లీకి రాను

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- వరద బాధితులకు అండగా ఉండేందుకే ఈ నిర్ణయమన్న కోమటిరెడ్డి
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తానని వెల్లడి
- కొంత కాలంగా ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్న కోమటిరెడ్డి



## మెట్రో గుడ్ న్యూస్

- గణేశ్ ఉత్సవాల వేళ మెట్రో సేవల పొడిగింపు
- ఈరోజు అన్ని టెర్మినల్ స్టేషన్ల నుంచి రాత్రి 11:45కు చివరి రైలు
- భక్తుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక ఏర్పాట్లు

02

# సభ 15 రోజులు కావాలి

## కానీ ఎందుకు రెండే రోజులు పెట్టారు?

- కనీసం 15 రోజులు సభ నిర్వహించాలని కోరాం
- ఫోర్త్ సిటీలో జరుగుతున్న అక్రమాలపై సభలో చర్చ చేయాలని కోరాం
- వరద మీద మాట్లాడుదాం అంటే బురద రాజకీయాలపై మాట్లాడుదాం అంటున్నారు
- రెండే రోజులు సభ నిర్వహించాలని BACలో నిర్ణయించారు
- రేపు సభలో ఎజెండా ఏంటి అంటే.. సమాధానం లేదు
- రాత్రికి డిసైడ్ చేసి చెప్తాం అంటున్నారు
- ముందు చెప్పకపోతే ఎలా ప్రిపేర్ అవ్వాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నం తప్ప మరేవ లేదు: హరీష్ రావు



**హైదరాబాద్, ప్రజాస్వరం**

అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (BAC) సమావేశం ముగిసింది. అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి హరీష్ రావు, సభ నిర్వహణపై ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ప్రజా సమస్యలపై చర్చ జరగాలన్న ప్రతిపక్ష డిమాండ్‌ను పట్టించుకోకుండా కేవలం రెండే రోజులు సభ నడపాలని నిర్ణయించడం సరైనది కాదని ఆయన మండిపడ్డారు. హరీష్ రావు ..మిగతా 2లో



# మూసీపై రాకపోకల బంద్

- జంట జలాశయాల గేట్లు ఎత్తివేయడంతో మూసీకి పోటెత్తిన వరద
- ముందుజాగ్రత్తగా మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకల నిలిపివేత
- గోల్నాక బ్రిడ్జి మీదుగా వాహనాల మళ్లింపుతో పెరిగిన ట్రాఫిక్ రద్దీ
- మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు
- ఉస్మాన్‌సాగర్ నుంచి 4, హిమాయత్‌సాగర్ నుంచి 3 గేట్ల ద్వారా నీటి విడుదల
- భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ, పోలీసుల నిరంతర నిఘా

02



## చైనాలో మోదీకి ఘన స్వాగతం

**మొదటిపేజీ తరువాయి**

కీ జై' అంటూ దేశభక్తి నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. జపాన్ పర్యటన ముగించుకుని నేరుగా చైనాకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, ప్రవాస భారతీయుల ఆత్మీయ స్వాగతంపై సంతోషం వ్యక్తం చేశారు. "చైనాలోని భారత సమాజం టియాంజిన్‌లో ఎంతో ప్రత్యేకమైన స్వాగతం పలికింది" అని ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా తెలియజేశారు. ఎస్‌సీవో సదస్సులో భాగంగా వివిధ దేశాల అధినేతలతో లోతైన చర్చలు జరపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆదివారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో ప్రధానమంత్రి మోదీ కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పలువురు ప్రపంచ నేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా ఆదివారం నాడు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో, సోమవారం నాడు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధానమంత్రి మోదీ సమావేశం కానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- **ఎరువుల సంక్షోభంపై గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన**
- **ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు**
- **కనీసం 15 రోజులపాటు అసెంబ్లీని నడపాలని డిమాండ్**
- **కాళేశ్వరం సహా అన్ని అంశాలపై చర్చకు సిద్ధమని ప్రకటన**
- **రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపణ**

**హైదరాబాద్, ప్రజాస్వరం**



రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్రంగా ఉందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గన్‌పార్క్ వద్ద నిరసనకు దిగింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు ఖాళీ యూరియా బస్తాలతో అమరవీరుల స్థూపం వద్ద తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రభుత్వం కనీసం 15 రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహించాలని, ఏ అంశంపైనైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ప్రభుత్వం సభను ఏకపక్షంగా నడిపించాలని చూస్తోందని, రైతుల సమస్యలపై చర్చ జరపకుండా తప్పించుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. "గత 10 ఏళ్లలో కేసీఆర్ పాలనలో ఎన్నడూ ఎరువుల కొరత రాలేదు. రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి లేదు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులు చెప్పులను, ఆధార్ కార్డులను లైన్లలో పెట్టే పరిస్థితి ఎందుకొచ్చింది?" అని ఆయన ప్రశ్నించారు. పండుగ రోజున కూడా రైతులు వర్షంలో తడుస్తూ ఎరువుల కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ సంక్షోభం, పంట నష్టపోయిన రైతుల సమస్యలపై అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. "రాష్ట్రంలో 600 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. ఆరు గ్యారెంటీల నుంచి 420 హామీల అమలు వైఫల్యం వరకు అన్నింటిపై చర్చిద్దాం" అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పీసీ ఘోష్ కమిషన్‌పై స్పందిస్తూ, "అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్" అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆ కమిషన్ విషయంలోనూ కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అసమ్మతి ఎమ్మెల్యేల అంశంపై స్పీకర్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ వేదిక కావాలని, అందుకు అనుగుణంగా సమావేశాల సమయాన్ని పెంచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.



## అధికార మార్పిడిలో కమ్యూనిస్టులు కీలకం

**మొదటిపేజీ తరువాయి**

దురాచరాలను రూపుమాపేందుకు ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. మొదటి తరంలో సురవరం ప్రతాప్ రెడ్డి, బూర్గుల రామకృష్ణరావు పాలమురు జిల్లాకు గొప్ప పేరు తెచ్చారని, రెండో తరంలో జైపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి వంటి వారు రాజకీయాల్లో రాణించారని అన్నారు.3రాజకీయం అంటేనే అధికారం అన్నట్లుగా కొందరు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అధికారంలో ఉంటాం కానీ ప్రతిపక్షంలో ఉండలేమన్నట్లుగా కొందరు ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. కానీ కమ్యూనిస్టులు మాత్రం ఎన్ని సంవత్సరాలైనా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారని అన్నారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం ఒక గొప్ప బాధ్యత అని ఆయన అన్నారు.

# రాహుల్ గాంధీకి నిరసన సెగ

**బీహార్, ప్రజాస్వరం**




కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన రాజకీయ యాత్రలో ఓ అనూహ్య చర్యతో అందరినీ ఆశ్చర్యపరిచారు. బీహార్‌లో తనకు వ్యతిరేకంగా నల్ల జెండాలతో నిరసన తెలుపుతున్న వారికి ఆయన స్వయంగా మిఠాయిలు అందించారు. బీహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహిస్తున్న రాహుల్ గాంధీకి భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) కార్యకర్తల నుంచి నిరసన ఎదురైంది. ఇటీవల రాహుల్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన తల్లిని ఉద్దేశించి కొందరు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ వారు నల్ల జెండాలు ప్రదర్శించారు. అయితే, నిరసనకారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేయకుండా రాహుల్ గాంధీ వారి వద్దకు మిఠాయిలు పంపించి సానుకూల దృక్పథాన్ని ప్రదర్శించారు. ఈ నిరసనల మధ్యే రాహుల్ గాంధీ తన యాత్రను కొనసాగించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో పాటు ఎన్నికల సంఘం కూడా కలిసి దేశంలో ఓట్లను దొంగిలిస్తున్నాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. బీహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా చేపట్టిన ఈ యాత్ర దేశవ్యాప్త ఉద్యమంగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధానిపై అనుచిత వ్యాఖ్యల వీడియో వైరల్ కావడంతో బీజేపీ తీవ్రంగా స్పందించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై రాహుల్ స్పందిస్తూ, "సత్యం, అహింస గెలుస్తాయి... అసత్యం, హింస నిలబడవు" అని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది దళితులు, మైనారిటీలు, మహిళలదని, కానీ మోదీ ప్రభుత్వం గెలుపు కోసం ఓట్లను దొంగిలిస్తోందని ఆయన ఆరోపించారు. బీహార్‌లో ఒక్క ఓటు కూడా దొంగతనానికి గురికాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.



## కాంగ్రెస్ కొత్త వ్యూహం

- **ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజహరుద్దీన్‌లు**
- **తెలంగాణ కేబినెట్ ఆమోదం**
- **గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఇద్దరి పేర్లు**
- **జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో అజహరుద్దీన్‌కు ఎమ్మెల్సీ పదవి**

**హైదరాబాద్ ప్రజాస్వరం**

తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై ఉత్కంఠకు తెరపడింది. ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ. కోదండరాం, అలాగే మైనారిటీ నాయకుడు, మాజీ క్రికెటర్ అజహరుద్దీన్‌ల పేర్లను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవులకు తెలంగాణ కేబినెట్ ఆమోదించింది. ఈ మేరకు ఇద్దరి పేర్లను గవర్నర్ ఆమోదానికి పంపింది. ఈ నిర్ణయం వెనుక కొన్ని కీలక పరిణామాలు ఉన్నాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అజహరుద్దీన్ ఎమ్మెల్యే అభ్యర్థి స్థానాన్ని ఆశించారు. అయితే.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అతనికి శాసన మండలిలో చోటు కల్పించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. గత కొంత కాలంగా ఈ ఎమ్మెల్సీ రేసులో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అమీర్ అలీ ఖాన్ పేరును కాంగ్రెస్ అధిష్టానం చివరి నిమిషంలో పక్కన పెట్టింది. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొ. కోదండరాంకు ఈ ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ వర్గాలను, ముఖ్యంగా మేధావులను తమ వైపు ఆకర్షించుకునే ప్రయత్నంలో భాగంగానే కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రొ. కోదండరాం ప్రస్తుతం తెలంగాణ జన సమితి అధ్యక్షుడిగా ఉన్నారు. కాంగ్రెస్ తో కలిసి గతంలో ఎన్నికల్లో పోటీ చేశారు. మాజీ క్రికెటర్, టీం ఇండియా కెప్టెన్ అయిన అజహరుద్దీన్ చాలా కాలంగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. గతంలో ఆయన లోక్‌సభ సభ్యుడిగా కూడా ఎన్నికయ్యారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకున్న ఆయనకు ఇప్పుడు ఎమ్మెల్సీ పదవి దక్కడం రాజకీయంగా కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయం ద్వారా కాంగ్రెస్ మైనారిటీ వర్గాలను సంతృప్తిపరచడంతో పాటు, హైదరాబాద్‌లో పార్టీ బలాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. సుప్రీంకోర్టు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను రద్దు చేసి షాక్ ఇచ్చింది. ఇప్పుడు అదే కోటాలో మళ్లీ కోదండరాంను నామినేట్ చేశారు రేవంత్ రెడ్డి. '15 రోజుల్లో మళ్లీ కోదండరాంను ఎమ్మెల్సీగా పంపుతా.. ఎవడు అడ్డొస్తాడో చూస్తా..' అని ఈ మధ్యే చెప్పారు. అన్నట్టుగానే మళ్లీ పంపించారు. ఇప్పుడు గవర్నర్ ఆమోదిస్తారా..? లేకుంటే చట్టపరమైన సవాళ్లు ఏమైనా ఎదురయ్యే అవకాశం ఉందా..? అనే విషయం తెలనుంది.

## గోపీనాథ్ నాకు ఆత్మీయుడు: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ప్రజాస్వరం**

దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు తెలంగాణ శాసనసభ నివాళి అర్పించింది. జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు గోపీనాథ్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నేతలు గోపీనాథ్ తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "రాజకీయంగా మా పార్టీలు వేరైనా, గోపీనాథ్ నాకు మంచి మిత్రుడు. ఆయన చూడటానికి చాలా క్లాస్‌గా కనిపించినా, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయనో అసలైన మాస్ లీడర్" అని సీఎం కొనియాడారు. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఆయన మరణం కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గోపీనాథ్ రాజకీయ, సినీ ప్రస్థానాన్ని రేవంత్ రెడ్డి సభకు వివరించారు. విద్యార్థి దశ నుంచే చురుగ్గా ఉన్న ఆయన, 1983లో తెలుగు దేశం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా, హుడా డైరెక్టర్‌గా, జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా పలు పదవులు చేపట్టారని గుర్తుచేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమాని అయిన మాగంటి, సినీ రంగంలో నిర్మాతగా కూడా రాణించారని పేర్కొన్నారు. 'పాతబస్తీ', 'రవన్న', 'భద్రాద్రి రాముడు', 'నా స్టైలే వేరు' వంటి నాలుగు చిత్రాలను ఆయన నిర్మించారని వెల్లడించారు. మరోవైపు శాసనమండలిలో మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి నివాళులర్పించారు. అనంతరం అసెంబ్లీని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

# సభ 15 రోజులు కావాలి

**మొదటిపేజీ తరువాయి**




మాట్లాడుతూ.. "BAC సమావేశంలో వర్షాల వల్ల జరిగిన నష్టాలపై, ఎరువుల సమస్యపై, విషజ్వరాలపై, ఫోర్త్ సిటీలో జరుగుతున్న అక్రమాలపై, పేదల కష్టాలపై చర్చ జరపాలని కోరాం. కానీ చర్చకు సమయం ఇవ్వకుండా రెండే రోజులు సభ పెట్టాలని నిర్ణయించారు. వరదలపై మాట్లాడుదామని అంటే బురద రాజకీయాలపై మాట్లాడుదామని అంటున్నారు. ఇది ప్రజలకు అన్యాయం" అని అన్నారు. అలాగే, రైతుల సమస్యలపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. "రైతుల కష్టం వారికి చీమ కుట్టినట్లు లేదు. ఎరువుల కొరతపై చర్చిద్దామన్నా సిద్ధంగా లేరు. బీజేపీ ఇవ్వడం లేదని చెప్పి తప్పించుకుంటున్నారు. ఇలా అయితే ప్రజల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయి?" అని ప్రశ్నించారు. సమావేశం అనంతరం మంత్రులు శ్రీధర్ బాబు వెల్లడించిన వివరాల ప్రకారం, రేపు అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై చర్చ జరగనుంది. అలాగే బీసీ రిజర్వేషన్ల బిల్లు సభలో ప్రవేశపెట్టనున్నారు. బీఆర్ఎస్ పార్టీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడానికి అనుమతించాలా లేదా అన్నది స్పీకర్ నిర్ణయిస్తారని చెప్పారు. మధ్యలో గణేష్ నిమజ్జనం, వరదల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సభకు కొన్ని రోజులు విరామం ఇవ్వాలని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. అయితే రేపటి అసెంబ్లీ పూర్తి ఎజెండా ఇంకా ఖరారు కాలేదని, రాత్రికి డిసైడ్ చేసి ప్రకటిస్తామని ప్రభుత్వం చెప్పిందని హరీష్ రావు విమర్శించారు. "ముందు చెప్పకపోతే ప్రతిపక్షం ఎలా ప్రిపేర్ అవుతుంది? ఇదంతా స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నం తప్ప మరేమీ కాదు" అని అన్నారు.

## మెట్రో గుడ్ న్యూస్

- **గణేశ్ ఉత్సవాల వేళ మెట్రో సేవల పొడిగింపు**
- **ఈరోజు అన్ని టెర్మినల్ స్టేషన్ల నుంచి రాత్రి 11:45కు చివరి రైలు**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

నగరంలో గణేశ్ ఉత్సవాల సందర్భంగా మెట్రో రైల్ సంస్థ ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. భక్తుల సౌకర్యార్థం నేడు మెట్రో సేవల సమయాన్ని పొడిగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో, అన్ని టెర్మినల్ స్టేషన్ల నుంచి చివరి మెట్రో రైలు రాత్రి 11:45 గంటలకు బయలుదేరుతుందని అధికారులు స్పష్టం చేశారు.ప్రస్తుతం నగరవ్యాప్తంగా గణపతి నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. ఈరోజు వారాంతం కావడంతో గణేశ్ విగ్రహాలను సందర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని, రాత్రి వేళల్లో ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మెట్రో యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.ఈ పొడిగింపు వల్ల భక్తులు ప్రశాంతంగా దర్శనాలు పూర్తి చేసుకుని, సౌకర్యవంతంగా తమ ఇళ్లకు చేరుకోవచ్చని మెట్రో వర్గాలు పేర్కొన్నాయి. "వినాయక దర్శనాలు ఇప్పుడు మరింత సులభం, టెన్షన్ లేకుండా ప్రయాణించండి" అని మెట్రో ఓ ప్రకటనలో వెల్లడించింది. సాధారణ రోజుల్లో కంటే ఆలస్యంగా రైళ్లు నడపడం ద్వారా భక్తులకు ఎక్కువ సమయం, సౌకర్యం కల్పించాలన్నదే తమ ఉద్దేశమని వివరించింది.

# మూసీపై రాకపోకల బంద్

- **జంట జలాశయాల గేట్లు ఎత్తివేయడంతో మూసీకి పోటెత్తిన వరద**
- **ముందుజాగ్రత్తగా మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకల నిలిపివేత**
- **గోల్నాక బ్రిడ్జి మీదుగా వాహనాల మళ్లింపుతో పెరిగిన ట్రాఫిక్ రద్దీ**
- **మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు**
- **ఉస్మాన్‌సాగర్ నుంచి 4, హిమాయత్‌సాగర్ నుంచి 3 గేట్ల ద్వారా నీటి విడుదల**

**హైదరాబాద్ ప్రజాస్వరం**

హైదరాబాద్‌లోని జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లకు భారీగా వరద నీరు చేరడంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని మూసీ నదిలోకి విడుదల చేశారు. దీంతో మూసీ ఉగ్రరూపం దాల్చి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా అత్యంత కీలకమైన మూసారాంబాగ్ బ్రిడ్జిని శుక్రవారం ఉదయం అధికారులు మూసివేశారు. బ్రిడ్జికి ఇరువైపులా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, పాదచారులతో పాటు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. వాహనాలను గోల్నాక బ్రిడ్జి మీదుగా మళ్లించడంతో ఆ మార్గంలో తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. మూసీ నదిలో నీటిమట్టం పెరుగుతున్నందున, దాని పరీవాహక ప్రాంతాలైన కిషన్‌బాగ్, జియాగూడ, మలక్‌పేట, పురానాపూల్, అఫ్జల్‌గంజ్, చాదర్‌ఘాట్, గోల్నాక, అంబర్‌పేట వంటి అనేక లోతట్టు ప్రాంతాలను అధికారులు అప్రమత్తం చేశారు. ఆకస్మిక వరదలు వచ్చి నీరు ఇళ్లలోకి చేరే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా చాదర్‌ఘాట్‌లోని ముసానగర్, కమల్‌నగర్ నదీ తీర మురికివాడల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. శుక్రవారం రాత్రి విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఉస్మాన్‌సాగర్ జలాశయం నాలుగు గేట్ల ద్వారా 1,304 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తోంది. హిమాయత్‌సాగర్ మూడు గేట్ల ద్వారా 2,300 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతోంది. మరోవైపు, చాదర్‌ఘాట్ కాజ్‌వే కింద నుంచి నీరు ప్రవహిస్తున్నప్పటికీ, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు స్పష్టం చేశారు. వర్ష సూచన ఉన్నందున జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు మూసీ పరీవాహక ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. ఏటా వరదలతో మునిగిపోయే మూసారాంబాగ్ బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారంగా, ప్రభుత్వం సుమారు రూ. 50 కోట్లకు పైగా వ్యయంతో కొత్తగా ఆరు లేన్ల హైలెవల్ బ్రిడ్జి నిర్మాణాన్ని గత ఏడాది ప్రారంభించిన విషయం తెలిసిందే.

# అసెంబ్లీకి రాను

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- వరద బాధితులకు అండగా ఉండేందుకే ఈ నిర్ణయమన్న కోమటిరెడ్డి
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తానని వెల్లడి
- కొంత కాలంగా ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్న కోమటిరెడ్డి



హైదరాబాద్, ప్రజాస్వరం

తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు రాజుకుంటున్నాయి. ఆ పార్టీకి చెందిన సీనియర్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తాను అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాబోనని సంచలన ప్రకటన చేశారు. ఈరోజు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, గన్ పార్క్ వద్దకు తన మద్దతుదారులతో చేరుకున్న రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అమరవీరుల స్థూపం తమకు గుడితో సమానమని, అక్కడికి రావడానికి ప్రత్యేక కారణాలు అవసరం లేదని అన్నారు. ఈ రోజు తర్వాత తాను మళ్లీ శాసనసభకు రాబోనని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో, ముఖ్యంగా కామారెడ్డి ప్రాంతంలో ప్రజలు వరదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమయంలో వారికి అండగా నిలవడమే తన కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. తన అనుచరులతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, బాధితులకు భరోసా కల్పిస్తానని తెలిపారు. అయితే, రాజగోపాల్ రెడ్డి నిర్ణయం వెనుక వేరే కారణాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తనకు మంత్రి పదవి దక్కలేదనే అసంతృప్తితో పాటు, తన నియోజకవర్గమైన మునుగోడుకు నిధులు కేటాయించడం లేదని ఆయన గత కొంతకాలంగా బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. ఇటీవల రీజనల్ రింగ్ రోడ్డు రైతుల సమస్యపై కూడా ఆయన ప్రభుత్వానికి భిన్నమైన వైఖరి తీసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికార పక్షంలో ఉన్నా తాను ప్రజల పక్షానే ఉంటానని ఆయన చెబుతూ వస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో ప్రత్యేకంగా చర్చిస్తున్న కీలక సమయంలో రాజగోపాల్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆయన తాజా వ్యూహం ఏంటనే దానిపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.



## జాతీయ స్థాయి కరాటే పోటీలలో నితన్య సిరి ప్రతిభ

- నితన్య సిరి ని అభినందించిన జిల్లా ఎస్పీ

మెదక్ ఆగస్టు 30 (ప్రజా స్వరం)

జాతీయ స్థాయి కరాటే పోటీలలో మెదక్ పోలీస్ విభాగానికి చెందిన హోం గార్డ్ నామ కృష్ణ కుమార్తె నితన్య సిరి అద్భుత విజయాలు సాధించి రాష్ట్రానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు శనివారం తన ఛాంబరులో నితన్య సిరి ని సర్టిఫికెట్, మెమెంటో, ఛాంపియన్షిప్ ట్రోఫీతో ఘనంగా సత్కరించారు. హైదరాబాద్ బోడుప్పల్‌లో ఇటీవల నిర్వహించిన ఆర్ఎస్ఎస్ కాయ్ జాతీయ స్థాయి కరాటే పోటీలలో నితన్య సిరి సీనియర్ బ్లాక్ బెల్ట్‌గా గర్ల్స్ విభాగంలో కటా, వెపన్స్ విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించింది. అదేవిధంగా గ్రాండ్ ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకోవడంతో పాటు ఉత్తమ రెఫరీగా సేవలందించడం విశేషమని ఎస్పీ అభినందించారు. ఇప్పటి వరకు నితన్య సిరి 11 బంగారు పతకాలు, రెండు అంతర్జాతీయ స్థాయి బంగారు పతకాలు, రెండు ఛాంపియన్షిప్ టైటిల్స్ సాధించడం ద్వారా తన క్రీడా ప్రతిభను నిరూపించిందని ఎస్పీ తెలిపారు. చిన్న వయస్సులోనే క్రీడా రంగంలో ఇంతటి విజయాలు సాధించడం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు. నితన్య సిరి విజయాలు కుటుంబానికే కాకుండా మొత్తం మెదక్ పోలీస్ విభాగానికీ గర్వకారణం అని,ఇలాంటి ప్రతిభావంతులైన ఆడపిల్లలు సమాజానికి ఆదర్శం భవిష్యత్తులో కూడా పోలీస్ శాఖ తరపున అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, ఆర్ఐ శైలేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఎస్ఐ నరేష్, మాస్టర్ రవీంద్ర కుమార్, స్థానిక కరాటే మాస్టర్ నగేష్ మల్లూరి, తల్లిదండ్రులు నామ కృష్ణ-కీర్తినేత తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్ట్ ను పరామర్శించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు

మెదక్ ఆగస్టు 30 (ప్రజా స్వరం)

ఇటీవల కంది శ్రీనివాస్ రెడ్డి మాతృ మూర్తి మణెమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. ఇందులో భాగంగా శనివారం శ్రీనివాస్ రెడ్డి ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, సీనియర్ జర్నలిస్ట్ గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# సమయపాలని పాటించని ఉద్యోగులపై కలెక్టర్ కొరడా

- కలెక్టరేట్ వివిధ శాఖల కార్యాలయాలు ఆకస్మిక తనిఖీ లు....
- ఎన్ఐసి కార్యాలయ పనితీరుపై కలెక్టర్ అసహనం....
- కలెక్టర్ తనిఖీలతో అధికారులు,సిబ్బంది హడల్
- సమయానికి రాని వారిపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశం....

మెదక్ ఆగస్టు 30 (ప్రజా స్వరం)



ఉద్యోగులందరూ బాధ్యతగా పనిచేసినప్పుడే శాఖల పనితీరు మెరుగుపడి ప్రజలకు ఉత్తమ సేవలో అందించిన వారు అవుతామని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖలు కార్యాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు రెవిన్యూ కార్యాలయంతో పాటు అవుట్వార్డ్ ఇన్వార్డ్ సెక్షన్, ఖజానా శాఖ కార్యాలయం, ఎన్ఐసి కార్యాలయం తనిఖీ హాజరు పట్టికని పరిశీలించి 11:30 అవుతున్న కొంతమంది సిబ్బంది విధులకు రాలేదని ఈ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్.ఐసి కార్యాలయ పనితీరు బాగోలేదని అధికారి విధుల్లో ఉండాల్సిన ఉద్యోగి కలెక్టర్కు సమాచారం ఇవ్వకుండా సెలవు పై వెళ్ళటం పై అసహనం వ్యక్తం చేశారు. మెమో జారీ చేయాలని డిఆర్ఓ ఆదేశించారు. ఖజానా శాఖ కార్యాలయం తనిఖీ చేస్తూ పెన్షన్ మంజూరులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఖజానా శాఖ కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సిబ్బంది హాజరు పట్టిక పరిశీలిస్తూ సమయపాలన పాటించని ఉద్యోగులపై మెమో లు జారీ చేయాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ తమ కర్తవ్య బాధ్యతలను చిత్త శుద్ధితో నిర్వహించాలని, ఉదయం 10:30 కల్లా కార్యాలయాలకు చేరుకుని క్రమశిక్షణగా విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో బాధ్యతారాహిత్యం తగదు అన్నారు. వివిధ శాఖల అధికారుల ఉన్నతాధికారుల ఆదేశాలు బేకాతర చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, ఏవో యూనస్, కలెక్టరేట్ కార్యాలయ అకౌంటెంట్ పరమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యామ్నాయ మార్గం కోసం ఎదురుచూపు

మెదక్ ఆగస్టు 30 (ప్రజా స్వరం)

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మెదక్ నుండి శివాయ్ పల్లి మక్తా భూపతి పూర్ వెళ్లే వంతెన కొట్టుకుపోయింది. ఈ సందర్భంగా అటుగా వెళ్లే శివాయ్ పల్లి తండా, శివాయ్ పల్లి, మక్తా భూపతి పూర్, తిమ్మనగర్, గుట్ట కింది పల్లె, రాయిన్ పల్లి, వెంకట పూర్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరద నీటి ఉధృతి తగ్గిన నేపథ్యంలో ఇప్పటికైన అధికారులు చొరవ చూపి గ్రామాలకు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేసి రాకపోకలు సుగమం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.









## అంకిత భావంతో, మానవత్వ కోణంలో అధికారులు పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, ఆగస్టు 30(ప్రజా స్వరం):

ప్రభుత్వ కళాశాలు, పాఠశాల భవనాల మరమ్మత్తు పనుల పురోగతిపై కళాశాల ప్రిన్సిపాల్ లు, ఎంపీడీవోలతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శని వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సెప్టెంబర్ 30 తేదీ లోపు మరమత్తు పనులు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు అనే ఉద్దేశంతో భవనాల మరమ్మతుల నిమిత్తం నిధులు మంజూరు చేసినప్పటికీ, పనులు వేగవంతం కాకపోవడం గల కారణాలను కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు కళాశాలల్లో మరమ్మత్తు పనులతో పాటు పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. భవనాల పైకప్పులో లీకేజీలు ఉన్నట్లయితే సత్వరమే మరమ్మతులు చేపట్టాలని అధికారుల సూచించారు. జిల్లాలో పూర్తిగా శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల మరమ్మత్తులకు అంచనాలతో నివేదిక రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అధికారులు పాఠశాల తనిఖీలకు వెళ్ళినప్పుడు భవనాల స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలించి తదనుగుణంగా పనులకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



- అధ్యక్షుడు నంగునూరి అశోక్ కుమార్ గుప్తా

జవహర్ నగర్, (ప్రజాస్వరం ):

అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నంగునూరు అశోక్ కుమార్ గుప్తా అన్నారు. శనివారం ఆర్యవైశ్య సంఘంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘంలో ఏర్పాటు చేసిన మండపంలో ఆర్యవైశ్య మహాసభ మేడ్చల్ జిల్లా కోశాధికారి బల్లి శ్రీధర్ గుప్త దంపతులు,కాప్రా మండల అధ్యక్షులు పెద్ది మురళీకృష్ణ గుప్తా దంపతులు ప్రత్యేక పూజ నిర్వహించారు. పర్యావరణ హితంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ భక్తితో ఆనందోత్సాహల మధ్యలో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



# పగడ్బందీగా గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు

- **జిల్లాలో నిండుకుండలా చెరువులు....**
- **సమన్వయంతో గణేష్ నిమజ్జన కార్యక్రమం....**
- **అధికారుల సలహాలు సూచనలు పాటించాలి...**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

**మెదక్ ఆగస్టు 30 (ప్రజా స్వరం):**

అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం జరిపేందుకు అవసరమైన ఏర్పాటను పగడ్బందీగా చేపట్టాలని జిలా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం మెదక్ మండల కేంద్రంలో కొంటూరు చెరువును జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు తో కలిసి వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జనం పాయింట్ల వద్ద రక్షణ కంచెలు, లైటింగ్, క్రేన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం, విద్యుత్ అంతరాయం కలిగినట్లయితే ఇబ్బందులు తలెత్తకుండా జనరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఘాట్ వద్ద పోలీస్, మున్సిపల్ సిబ్బంది, గజ ఈతగాల్లతో పాటు వాటంటీర్ల ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ రాజశేఖర్ రెడ్డి, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# తండా బాధితులకు అండగా ఉంటాం

- **రైతులకు పంట నష్ట పరిహారం అందజేయాలి.**
- **దెబ్బతిన్న కల్వర్టులు, రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి.**
- **యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలి...**
- **బీ అర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి.**

**మెదక్ ఆగస్టు 30 (ప్రజా స్వరం)**

అకాల వర్షాలకు పంట పొలాలు నీట మునిగి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మరమ్మతులు చేపట్టాలని బీ ఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం .పద్మాదేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన హవెలిఘనపూర్ మండలం దూప్ సింగ్ తండా బాధితులను ఆమె పరామర్శించారు. తండాలోని ప్రతి ఇంటికి తిరుగుతూ పరిసర పరిసర ప్రాంతాలను సందర్శించారు. రాజ్ పెట్ పేట గ్రామంలో వరదలో కొట్టుకుపోయి మృతి చెందిన యాదవ్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ దూప్‌సింగ్ తండా జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో తండావాసులు సమీపంలోని గుట్టపైనే ఉన్నారని, తాగడానికి నీరు, ఆహారం లేక అలమట్టించారని, సహాయక చర్యలు చేయడంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాలు కురవడంతో బూర్గుపల్లి వద్ద రోడ్ కోతకు గురై వాడి, రాజ్‌పేట్, కొత్తపల్లి, కప్రాయిపల్లి, కప్రాయిపల్లి తండా, దూప్‌సింగ్ తండాకు రాకపోకలు నిలిచిపోయని అన్నారు. దూప్ సింగ్ తండా ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మూడు కోట్లు వ్యయంతో బ్రిడ్జి మంజూరు అయిందని అన్నారు. బ్రిడ్జ్ వరకు కూడా టెండర్ అయిందని కాంట్రాక్టర్ 40% నిర్మాణ పనిని పూర్తి చేశాడు. అంతలో ప్రభుత్వం మారడంతో కాంట్రాక్టర్కు ఎన్ఓసి (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ) ఇవ్వనందున బ్రిడ్జ్ పని చేయలేకపోయాడనీ అన్నారు. ఇంకా 60% పని పెండింగ్లో ఉన్నందున ఆ కాంట్రాక్టర్కు ఇప్పటి వరకు పూర్తి అయ్యిన నిర్మాణ పనులకు ఎన్ఓసి ఇచ్చి ఉంటే బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యదన్నారు. కాంట్రాక్టర్కు ఎన్ఓసి సర్టిఫికెట్ రెండు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని అన్నారు. అయినా ప్రభుత్వము ఈ కక్ష సాధింపు చర్యలు ఏంటో అర్థం కావడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఈఎంసి, ఇరిగేషన్ అధికారులు స్పందించి కాంట్రాక్టర్కు ఎన్ఓసి ఇప్పించాలని, బ్రిడ్జ్ నిర్మాణ పనులను తొందర పూర్తి చేసి తండావాసులకు అందించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వం స్పందించి కాంట్రాక్టర్కు ఎన్వోసీ సర్టిఫికెట్ ముందు ఇచ్చే ఉంటే ఈ బ్రిడ్జి పని ఎప్పుడో పూర్తయ్యదని అన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయి ఉంటే ఇలాంటి విపత్తులో దూప్ సింగ్ తాండ గ్రామానికి చేరుకొని ప్రజలను కాపాడే అవకాశం కోల్పోయిందని అన్నారు. ఇప్పటికైనా బ్రిడ్జ్ నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేసి దూప్ సింగ్ ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించాలని, భారీ వర్షాలకు కొట్టుకపోయిన రోడ్లను, కోతకు గురైన చెరువు గాండీలను, కాల్వలను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, హవేళిఘనాపూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచు లు యామి రెడ్డి, సాయిలు, చిన్న గౌడ్, సాయ గౌడ్, నాయకులు సిద్దిరాం రెడ్డి, బిక్షపతి రెడ్డి, సతీష్ రావు, బాలరాజ్, రాంచంద్రారెడ్డి, మ్యాకల సాయిలు, రవీందర్ గాడ్, మల్లయ్య, చంద్రం, అశోక్, సాప సాయిలు, శ్రీను నాయక్, రంజిత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.





# లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ






**వికారాబాద్, ఆగస్టు 30(ప్రజా స్వరం):**

భూ సర్వే ప్రక్రియను సక్రమంగా చేపట్టేందుకు ఖచ్చితమైన అవగాహనకై శిక్షణను పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శనివారం మద్గుల్ చిట్టంపల్లి లోని డిపిఆర్సి భవనంలో ఆగస్టు 18 నుండీ రెండవ విడత 50 రోజుల పని దినాల్లో లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణనిచ్చే కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ విచ్చేసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టానికి అనుగుణంగా భూముల సర్వే నిమిత్తం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవికతను పరిశీలించి సర్వే నివేదికను అందజేయాల్సి ఉంటుందని దీనికి కచ్చితమైన శిక్షణను పొందాలని ఆయన తెలిపారు. రెండవ విడతలో వికారాబాద్ జిల్లాలో 107 మంది లైసెన్స్ సర్వేయర్లకు భూ భారతి చట్టంలో సర్వే నంబర్ల వారిగా సర్వేలు నిర్వహించి రైతుల ఇబ్బందిని తొలగించేందుకు గాను లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, ఎలాంటి తప్పిదాలకు తావునీయకుండా శిక్షణ పొందాలని ఆయన సూచించారు. శిక్షణ సమయంలో స్పష్టమైన అవగాహన కలిగి ఉండేలా అవగాహన కల్పించుకోవాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న సర్వేయర్లు భూభారతి చట్టంలోని భూ సర్వేలు నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలకు సంబంధించిన భూముల జోలికి వెళ్లకుండా, ప్రభుత్వ భూములను కూడా గుర్తించాల్సిన అవసరం ఉంటుందని ఆయన తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో కార్యక్రమంలో డిఆర్ఓ మంగీలాల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి, డివిజన్ సర్వేయర్లు పాల్గొన్నారు.



# చెన్నపురం చెరువును అభివృద్ధి చేయండి

- **మున్సిపల్ అధికారులకు రైతు సంఘం నాయకుల వినతి**

**జవహర్ నగర్, ఆగస్టు 30, (ప్రజాస్వరం):**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెన్నాపురం చెరువును అభివృద్ధి చేయాలని శనివారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశరథ మాట్లాడుతూ... చెన్నపురం చెరువును గత ప్రభుత్వంలో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని కట్ట మరమ్మత్తులు చేసి చేతిలో దులుపుకున్నారని ప్రస్తుతం చెరువు పరిస్థితి మరి దుర్భరంగా తయారైందని చెత్తా చెదారం, గుర్రపు డెక్క చెరువు పూర్తిగా కలుషితమైతుందని భావన నిర్మాణ వ్యర్థాలు, చెత్త చెదారంతో పూర్తిస్థాయిలో చెరువును కలుషిత కాసారంగా మారుస్తున్నారని వెంటనే మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టి చెరువును మరమత్తు చేపట్టి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. కోసం కొట్లా రూపాయలు వేసి చెరువు కట్ట మాత్రమే మరమ్మతులు చేసి చేత దులుపుకున్నారు అని దశరథ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్ జిల్లా కార్యదర్శి మిమ్మల్ని నరసింహ, అధ్యక్షులు డి జంగయ్య, ప్రజా శక్తి మండల కళాకారుడు వి వెంకటచరి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పి లక్ష్మణ్, సిపిఐ శివానగర్ కార్యదర్శి కిరణ్,రైతు సంఘం నాయకుడు ఎం బాలయ్య, ఏ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టాన్ని అంచనా వేయాలి

- **రైతులను ప్రభుత్వం పంట నష్టం అందజేయాలి...**

**మెదక్ ఆగస్టు 30 (ప్రజా స్వరం)**

హావేలీ ఘనపూర్ మండలం పోచమ్మరాలు గ్రామ వద్ద మెదక్ బోధన్ రోడ్డు పూర్తిగా పోచారం ప్రాజెక్టు వద్ద వరదల వల్ల పంట నష్టపోయిన రైతుల పిల్లలను బిజెపి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలం వరద ఉధృతికి పూర్తిగా కొట్టుకపోవడంతో పొలంలో మట్టి కోతకు గురై ఇసుక మేటలు రాళ్లు దర్శనం ఇస్తున్నాయని అన్నారు. బాధిత కుటుంబాలకు వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపమని కోరడం జరిగిందని అన్నారు. జక్కన్నపేట పోచమ్మరాలు మధ్యన ఉన్న రోడ్డు జక్కన్నపేట చెరువు అలుగు తాకిడికి పూర్తిగా ధ్వంసం అయిందని ఆ రోడ్డు పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొత్తపల్లి సురేందర్ గౌడ్, బూరుపల్లి బూత్ అధ్యక్షుడు చవ్వ గంగారం, పోచంరాలు గ్రామానికి చెందిన కట్ల సుమన్, గొర్రె బీరప్ప, జక్కన్నపేట్ బూత్ అధ్యక్షుడు శీల, విష్ణు, రాజ్, నరేష్, రాజు, దయానంద్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





# కలెక్టరేట్ గణేశుడికి పూజలు

**వికారాబాద్, ఆగస్టు 30(ప్రజా స్వరం ):**
గణేష్ ఉత్సవాల సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ లతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. ఆదివారం కలెక్టరేట్ గణేశుడి నిమజ్జనం చేయుచున్న సందర్భంగా గత మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ స్వయంగా పాల్గొని అన్న ప్రసాదాలను ఉద్యోగులకు వడ్డించారు.



# ప్రైమరీ పాఠశాలల్లో ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తు

- **జిల్లా విద్యాధికారి రేణుకా**

**వికారాబాద్, ఆగస్టు 30(ప్రజా స్వరం):**
ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా విద్యాధికారి రేణుకా దేవి ఒక నా ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు కనీస అర్హత ఇంటర్ లేదా సమానమైన అర్హతను కలిగి ఉండాలన్నారు. శిశు విద్య లేదా ప్రైమరీ టీచింగ్ లో అర్హత కలిగిన వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఆయా పోస్టులకు కనీస అర్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ఎంపికైన వారికి గౌరవ వేతనం ఒక విద్యా సంవత్సరానికి 10 నెలలు మాత్రమే చెల్లించబడుతుందని మరియు జిల్లాస్థాయి ఎంపిక కమిటీ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ఎంపికైన ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్కు తప్పనిసరిగా శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఇన్స్పెక్టర్ మరియు ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోబోయే అభ్యర్థులు కచ్చితంగా ఆ గ్రామానికి చెందిన అభ్యర్థులై ఉండాలని వారు నివాస ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని ఆమె తెలిపారు.
దరఖాస్తులను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 9 వరకు సమర్పించాలని ఆమె తెలిపారు.
ఇన్స్ట్రక్టర్కు ఇంటర్మీడియట్, ఆయాకు ఏడవ తరగతి విద్య అర్హత జతపరచాలని , వయస్సు 18సం నుంచి 44 సంవత్సరాలలోపు ఉండాలని ఆమె తెలిపారు.
ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.
1. బాస్పాపూర్
2. నవాంధ్గి
3. డామార్చెడ్
4. సాలిమ్డాపూర్
5. కనుమకల్వ
6. తక్రియ నాయక్ తాండ, 7. డోర్నల్ , 8 ఇలాబాద్ టాండా, 9. ఐనాపూర్,
10. అల్లాపూర్,
11. పోల్కాంపల్లి
12. గౌరారం,
13. నాజ్ ఖాన్ పల్లి,
14. ఎ.కె. తాండ
15. అన్నాసాగర్,
16. గాకరామ్రేడి పల్లి,
17. కట్టెపహాడ్ తాండ ,
18.మల్లికార్జునాగిరి,
19. పిల్లిగండ్లా
20. షాపూర్ ,
21. చక్రాంపల్లి
22.లచ్చినాయక్ తాండా,
23.ఎంకేపల్లి,
24. కేశవపల్లి,
25. రంగపూర్
26.ఖుద్వాండపూర్
27. రావులపల్లి,
28.మల్లెమోనిగూడ,
29. సయ్యద్ మాల్కాపూర్
30. వోగిపూర్
31. చెంగ్‌పూర్
32. సాంగెంఖుర్దు
33.చెన్నరం పాఠశాలల్లో ఖాళీగా ఉన్నట్లు డీఈవో ఆ ప్రకటనలో తెలిపారు.







# బీజేపీ పార్టీ లో చేరిన కాలనీ వాసులు

మెదక్ ఆగస్టు 30 (ప్రజా స్వరం) దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై శనివారం నర్సాపూర్ పట్టణం చైతన్యపురి కాలనీ చెందినవారు బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి, నాగరాజు, జిల్లా కార్యదర్శి బాలరాజు, ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# రహదారులు, అభివృద్ధి పనుల గురించి సీఎం రేవంత్ రెడ్డి కి వినతి పత్రం

**వికారాబాద్, ఆగస్టు 30(ప్రజా స్వరం):**
రాష్ట్ర అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి కి ,సహాచర ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీ ఆవరణలో స్వాగతం పలికిన తాండూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిలు తాండూర్,పరిగి, షాద్ నగర్ నియోజకవర్గలకు సంబందించిన రహదారులు మరియు పలు అభివృద్ధి పనుల గురించి సహచర ఎమ్మెల్యేలు రాంమోహన్ రెడ్డి ,వీర్లపల్లి శంకర్ తో కలిసి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పదించడంతో ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యేలు ధన్యవాదాలు తెలిపారు.



# అత్తగారి పాడె మోసిన చిరంజీవి

**హైదరాబాద్ ఆగస్టు 30(ప్రజాస్వరం):**
ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి, దివంగత నటుడు అల్లు రామలింగయ్య భార్య అల్లు కనకరత్నమ్మ (94) ఈ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, తన నివాసంలోనే కన్నుమూశారు. ఆమె అంత్యక్రియలు కోకాపేటలోని ఫామ్‌హౌస్‌లో జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఓ భావోద్వేగ దృశ్యం అందరినీ కదిలించింది. మెగాస్టార్ చిరంజీవి తన అత్తమ్మ కనకరత్నమ్మ పాడెను భుజాలపై మోశారు. అల్లు అర్జున్ తో కలిసి ఆయన కనకరత్నమ్మ పాడెను మోశారు. రామ్ చరణ్ కూడా అక్కడే ఉండి, అంత్యక్రియల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఉదయమే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న చిరంజీవి, రామ్ చరణ్ అల్లు కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# రుషికొండ రిసార్ట్స్ పై నాడు కూటమి నేతల విషప్రచారం

- **వైయస్ జగన్ ప్యాలెస్ అంటూ తప్పుడు కూతలు**
- **ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్**

**విశాఖపట్నం, ఆగస్ట్ 30(ప్రజాస్వరం):**
విశాఖ నగరానికి తలమానికంగా గత ప్రభుత్వం నిర్మించిన రిషికొండ రిసార్ట్‌స్‌పై వైయస్ జగన్ ప్యాలెస్ అంటూ తప్పుడు కూతలు కూసిన కూటమి నేతలు ఈరోజు వాటిని ప్రభుత్వ భవనాలుగా పేర్కొంటూ జీఓ ఎలా జారీ చేశారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు. విశాఖపట్నం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు, అధికారంలోకి వచ్చిన తరువాత కూడా రిషికొండ రిసార్ట్‌స్‌పై చంద్రబాబు, పవన్, లోకేష్‌లు ఎలాంటి దుష్ప్రచారం చేశారో మరిచిపోయారా అని నిలదీశారు. ప్రభుత్వ పరంగా నిర్మించిన ఈ నిర్మాణాలపై సిగ్గు లేకుండా, ఇష్టారాజ్యంగా మాట్లాడిన నేతలు ఇప్పుడు వాటిని ప్రభుత్వ భవనాలే అంటూ సమర్థించుకుంటున్నారని, గతంలో తాము చేసిన విష ప్రచారానికి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే గతంలో మా ప్రభుత్వంలో నిర్మించిన రుషికొండ రిసార్ట్స్ కూటమి నేతలకు పొలిటికల్ టూరిజం డెస్టినేషన్ గా మారింది.

**రిసార్ట్స్ లో పైభాగం ఊడిందా? కట్ చేసి పడేశారా?**

ఆ రోజు మా పార్టీ విధానం ప్రకారం విశాఖపట్నాన్ని ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేయాలి, ఇక్కడ నుంచే ముఖ్యమంత్రి పరిపాలన చేస్తామని చెప్పాం. ఒకవేళ విశాఖపట్నం నుంచి పాలన చేయాల్సి వస్తే అనుకూలమైన నిర్మాణాలపై సీనియర్ ఐఏఎస్ అధికారులు ఆలోచన చేశారు. ముగ్గురు అధికారుల కమిటీ నిర్ణయం మేరకు రుషికొండ రిసార్ట్స్ ముఖ్యమంత్రికి, కాపులుప్పాడలో ప్రధాన పరిపాలన భవనాల నిర్మాణం చేస్తే బాగుంటుందని సిఫార్స్ చేశారు. దానికనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అయితే ఆ తర్వాత వచ్చిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో మేం అధికారం కోల్పోయాం. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరగా వైయస్ జగన్‌పై తప్పుడు ప్రచారం చేయడమే ఎజెండాలో పాలన సాగిస్తున్నారు. నిన్న పవన్ కళ్యాణ్ రుషికొండ రిసార్ట్స్ అంతా తిరిగారు. ఎక్కడో ఒకచోట సీలింగ్ బోర్డు పడిందని హంగామా చేశారు. వారు మీడియాకు ఇచ్చిన ఫోటోలను పరిశీలిస్తే... సీలింగ్ ఆయనకు ఓ ఏడెనిమిది అడుగులు దూరంలో ఉంటే... ఊడిన సీలింగ్ పెచ్చులు మాత్రం ఆయన కాళ్ల దగ్గర కనిపిస్తున్నాయి. అది పడిపోయిందా? లాగి పడేశారా ? స్పష్టంగా ఊడిపోయిన భాగంలో ఎవరో కట్ చేసినట్లు పైన కనిపిస్తోంది.. కింద మరో వ్యక్తి దీన్నంతా వీడియో షూట్ చేస్తున్నాడు. అంతా సినిమాటిక్ రికార్డింగ్. ప్రచారం కోసమే ఇది వారు ఉద్దేశ్యపూర్వకంగా చేసిన పనేనని స్పష్టమవుతుంది.




**రూ.200 కోట్ల పూరిగుడిసెలో చంద్రబాబు**

రుషికొండ ఇంద్రభవనం అని, వైయస్ జగన్ ప్యాలెస్ అని ఇవన్నీ ఆయన సొంత భవనాలని ఎన్నికల ముందు నుంచి కూటమి నేతలు దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారు. నేటి వరకు కేవలం రాజకీయ అవసరాల కోసమే ఈ భవనాన్ని వాడుకుంటున్నారు. రూ.200 కోట్లతో చంద్రబాబునాయుడు గారు జూబ్లీహిల్స్ లో ఒక ఇల్లు కట్టుకుంటే మాత్రం వారికి అదొక చిన్న పూరిగుడిసెగా కనిపిస్తోంది. వారి దృష్టిలో అమరావతిలో చంద్రబాబు కొత్తగా 5 ఎకరాల్లో కడుతున్న రాజసౌధాలు పేదలు నిర్మించుకునే గవర్నమెంట్ స్కీమ్ ఇళ్ళు. కానీ వైయస్ జగన్ తాడేపల్లి సొంతగా ఇల్లు నిర్మించుకుంటే మాత్రం అది ప్యాలెస్, కూటమి నేతలంతా దానిపై నిత్యం ఏడవడమే పనిగా పెట్టుకున్నారు. గడిచిన కాలంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఎప్పుడైనా ఉమ్మడి రాష్ట్రంలో తన హయాంలో జనం మెచ్చుకునేలా కట్టిన ఓ మంచి నిర్మాణాన్ని చూపగలరా..? రూ.5 వేల కోట్లతో అమరావతిలో తాత్కాలిక భవనాలు కట్టారు. అవి ఎలా ఉన్నాయో.? వర్షం పడితో, ఎలా పైకప్పు నుంచి నీరు కారి జలమయం అవుతున్నాయో ప్రజలందరూ చూశారు. నిన్న పవన్ కళ్యాణ్ వారి శాసనసభ్యులు రుషికొండ రిసార్ట్‌స్‌కు వెళ్లి అబ్బురపడ్డారు. ఆ భవనాలు చూసిన తర్వాత వాటిని ముఖ్యమంత్రి వినియోగించుకోవాలా? ఆయన కుమారుడు వాడుకోవాలా? లేక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వాడుకోవాలా అన్నది తెలియని పరిస్థితుల్లో ఆ భవనాల కోసం పోటీ పడుతున్నట్టు వారి వైఖరి కనిపించింది. కానీ ముందే ఆ భవనం మీద తప్పుడు ప్రచారం చేశాం కాబట్టి వాటిని వినియోగించుకుంటే ఎక్కడ బూమరాంగ్ అవుతుందేమోనన్న భయంతో, రుషికొండ భవనాల వద్దకు వెళ్ళి ఫోటోలు తీసుకుని, యధాప్రకారం గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. పవన్ కళ్యాణ్ పర్యటన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నిన్న సాయంత్రం రుషికొండ భవనాలను ఏ విధంగా వినియోగించుకోవాలో తేల్చడానికి ముగ్గురు మంత్రుల ఉపసంఘాన్ని నియమిస్తూ జీవో విడుదల చేసింది. అందులో చాలా స్పష్టంగా రుషికొండలో నిరుపయోగంగా ఉన్న రిసార్ట్‌స్‌ను ఎలా వినియోగించుకోవాలో తేల్చడానికి మంత్రి వర్గ ఉపసంఘం నియామకం రాని రాశారు.

**వైయస్సార్సీపీదీ ఒక్కటే నినాదం..**

ఇదంతా ముందుగానే గ్రహించి ఆ రోజే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఎన్నికల ప్రచారంలో చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టేనని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలను, స్టీల్ ప్లాంట్ కార్మికులనుద్దేశించి.. మీరు కూటమి ప్రభుత్వానికి ఓటేస్తే.. ప్రయివేటీకరణకు ఓటేసినట్లే అని చెప్పారు. మాకు బాధ్యత ఉంది కాబట్టే... ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించాం, ఒక్క కాంట్రాక్ట్ కార్మికుడి ఉద్యోగం కూడా పోకుండా చూసుకున్నాం. జీతాలు, ఇంక్రిమెంట్లు అపకుండా చూసుకున్నాం. వీఆర్ఎస్ లు కూడా లేవు. కానీ ఇవాళ స్టీల్ ప్లాంట్ క్వార్టర్స్ లో రూ.50 పైసలు విద్యుత్ యూనిట్ ధర రూ. 8,9 చేశారు. ఆ రోజు జగన్మోహన్ రెడ్డి ఒప్పుకోలేదు కాబట్టే స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ కాలేదు. అందుకే కేంద్రం వెనుకడుగు వేసింది. ఐదేళ్లుగా స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ జరగలేకపోవడానికి కారణం జగన్ అనే ముఖ్యమంత్రే అన్న విషయం గుర్తుపెట్టుకొండి అని ఆ రోజే చెప్పారు. గాజువాకలో టీడీపీకి ఓటు వేస్తే.. ప్రయివేటీకరణకు ఆమోదం తెలిపిన ఎన్డీయేకు ఓటు వేస్తే.. స్టీల్ ప్లాంట్ అమ్మకానికి మీరు ఆమోదం తెలిపినట్టేనని చాలా స్పష్టంగా చెప్పారు. ప్రయివేటీకరణ ఆగాలంటే వైయస్సార్సీపీకి ఓటేయాలని చెప్పారు. ఎన్నికల తర్వాత కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి కూడా చాలా స్పష్టంగా జనవరి 17 2025 నాడు చెప్పారు. వైయస్సార్సీపీ ప్రభుత్వం 202021లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని చాలా స్పష్టంగా చెప్పారు. కానీ కూటమి ప్రభుత్వ పెద్దలు, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లకు వారి అవసరాలకు మాత్రమే విశాఖపట్నం కావాలి తప్ప ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బంది అంటే మాత్రం స్పందించారు. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా స్పష్టంగా చెబుతోంది. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా మా పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో.. మాతో కలిసివచ్చే పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులను కలుపుకుని పెద్ద ఎత్తున కార్యాచరణ రూపొందించబోతున్నాం. తద్వారా కార్మికులకు, ఉద్యోగాలు కోల్పోయిన కాంట్రాక్ట్ కార్మికులు, భూములిచ్చిన నిర్వాసితులకు అండగా నిలబడుతూ.. ప్రయివేటీకరణ జరగకుండా బాధ్యత తీసుకుంటామని అమర్నాథ్ స్పష్టం చేశారు.



# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

- **మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**

**ఎన్టీఆర్ జిల్లా, ప్రజాస్వరం**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని, వారి ఆర్థిక అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాగా నిలుస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ లబ్ధిదారులకు అందజేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని 24 మందికి రూ.15,69,189లు, విజయవాడ రూరల్ మండలంలోని 11 మందికి రూ.5,40,302లు తాజాగా మంజూరయ్యాయి. మరొకరికి రూ.2.25లక్షల లెటర్ ఆఫ్ కెడిట్ (ఎల్.ఓ.సి) మంజూరైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 1096 మందికి రూ.8.29 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయినట్లు వెల్లడించారు.చెక్కులను, సీఎం చంద్రబాబు గారి సందేశ పత్రాలను అందచేసిన అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి

- **టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి**

**శ్రీకాళహస్తి, ప్రజాస్వరం**



వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం ఆయన వినాయక కమిటీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. గణపతి మండపాలకు విద్యుత్ తీగలను ఎవరూ అనవసరంగా ముట్టుకోకుండా చూసుకోవాలన్నారు. కవర్ లేని హాలోజన్, లాంపులను వాడవదన్నారు. రాత్రి సమయంలో ముగ్గురు వాలంటీర్లు మండపంలో నిద్రించాలన్నారు. ఇక మండలపాల వద్ద పందులు, కుక్కలు రాకుండా స్టేజీ కింద ఖాళీ స్థలంలో చెక్కతో మూసి ఉంచాలన్నారు. ఇక మండపాల వద్ద అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే బాణాసంచ తదితర వస్తువులను ఉంచరాదని తెలిపారు. మండపాల వద్ద జరిగే కార్యక్రమాలు రోడ్డుపైకి రాకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి సమయంలో మండపాలను మూసే సమయంలో నూనె దీపం విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని చెప్పారు. వినాయక మండపాల వద్ద కొత్త వస్తువులు, బ్యాగులు, బ్రీఫ్‌కేసులు, బొమ్మల వస్తువలపై నిఘా ఉంచాలన్నారు. అందులో పేలుడు పదార్థాలు ఉండే అవకాశం ఉందని చెప్పారు. ప్రతిరోజు మండపాలను కమిటీ సభ్యులు సోదా చేసి ఏదైనా అనుమానిత వస్తువులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. భక్తులు తమ వెంట తెచ్చే లగేజీ, బ్యాగులను మండపాల వద్ద అనుమతించకూడదన్నారు. ఇక మండపాల వద్ద వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసుకోవాల్సిన బాద్యత నిర్వాహకులపై ఉందన్నారు. ఆదివారం నిర్వహించే నిమజ్జన వేడుకలను డీజే లు టపాసులు బాణా సంచాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుని శాంతి భద్రతల సీసీ కెమెరాల పరిరక్షణల నడుమ ప్రశాంత వాతావరణంలో పూర్తిచేయాలని సీఐ నాగార్జునరెడ్డి సూచించారు.

# కొలిమిగుండ్లలో పర్యటించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

- **కొలిమిగుండ్ల**

**కొలిమిగుండ్ల, ప్రజాస్వరం**

మండల కేంద్రంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శనివారం నాడు పర్యటించారు. కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం కావడంతో మహిళలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న విజయోత్సవ ర్యాలీలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో కంటే కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. అనంతరం రెండు కోట్ల రూపాయలతో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు నిర్మించిన నూతన కళ్యాణ మండపాన్ని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శనివారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి,మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, మూలే హుస్సేన్ రెడ్డి, వి ఆర్ లక్ష్మీ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, నంద్యాల నారాయణ రెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నుపూస రామ చంద్రా రెడ్డి, గొంగటి హుసేన్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, సత్యం, కలవటాల కృష్ణ రంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, పులి ప్రకాష్ రెడ్డి, అందే రాము, గూలి నాగేశ్వ రెడ్డి, శ్రీనివాసులు, మంద విజయ్, బొట్టు స్వామి, రఘురామిరెడ్డి, తోట అమర్నాథ్ రెడ్డి, తోట నాగమల్లారెడ్డి, బాయికాటి బ్రదర్స్, కళ్యాణ్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, జయలక్ష్మి రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, కోటపాడు శివారెడ్డి, కమ్మవారిపల్లె వెంకటేశ్వరరావు, కత్తి రామదాసు, ఎర్రగుడి రాజగోపాల్, నిమ్మకాయల దస్తగిరి, లోకనాథరెడ్డి, దాసరి గోపాల్, మహిళా నాయకురాలు రమణమ్మ, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా కొరతపై బీఆర్ఎస్ నాయకుల ధర్నా

**హైదరాబాద్,ప్రజాస్వరం**



వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ మంత్రులు శనివారం మెరుపు ధర్నా నిర్వహిం చారు. యూరియా కొరతపై ప్రభుత్వం స్పందించి ఇప్పటిలోగా పంపిణీ చేస్తారో చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూరియా కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. అసెంబ్లీ నుంచి అగ్రికల్చర్ కమిషనరేట్‌కు ర్యాలీగా వెళ్లారు. వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ తరువాత అగ్రికల్చర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన కేటీఆర్, హరీశ్ రావు, నిరంజన్ రెడ్డితోపాటు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసనసభ వాయిదా అనంతరం హరీశ్ రావు, కేటీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో కలిసి అసెంబ్లీ ఆవరణం నుంచి వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి యూరి యా కొరతను నిరసిస్తూ ర్యాలీగా వెళ్లారు. యూరి యా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బయటకు వచ్చి యూరి కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు, నేతలు ఆందోళనకు దిగారు. యూరియా కొరత ఎప్పుడు తీరుతుంది రైతులకు పూర్తిస్థాయిలో యూరియా ఎప్పుడు అందుబాటులోకి వస్తుంది వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు ఇక్కడి నుంచి కదలబోమని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఆందోళనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కోసం రైతులు రోడ్లెక్కి ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వానికి కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. ఆందోళన ఉధృతం కావడం తో పోలీసులు జోక్యం చేసు కొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావులతో పాటు పలువురిని అదుపు లోకి తీసుకున్నారు.




# యూరియా కోసం చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ధర్నా

- **ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది**
- **రైతులకు వెంటనే యూరియా అందించాలని డిమాండ్....**
- **రైతులకు వడ్ల బోనస్ డబ్బులు,రెండు లక్షలు బ్యాంకులో కట్టుకున్న రైతులకు డబ్బులు చెల్లించాలన్న పెద్ది**

**నర్సంపేట , ప్రజాస్వరం**

రెండు నెలలుగా యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోవడం లేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు.శనివారం చెన్నారావు పేట మండల కేంద్రం ఎమ్మార్వో కార్యాలయం ముందు రైతులతో ధర్నా చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్ది మాట్లాడుతూ,రైతులు రెండు నెలలుగా యూరియా కోసం క్యూలైన్డ్లు కట్టి ఎదురు చూస్తున్నప్పటికి ఫలితం లేదన్నారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ అని చెప్పి మోసం చేశారని ,40 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు.2 లక్షలకు పైబడి బాకీ ఉన్నా రైతులు బ్యాంకుల్లో పుస్తెలు కుదపెట్టి అప్పు కట్టారని విమర్శించారు.ఆ రైతులకు 2 లక్షల రుణామాఫీ వెంటనే చెల్లించాలని కోరుతూ, సన్నావడ్లకు క్వింటాకు 500 రూపాయలు బోనాస్ అని చెప్పి మూడు నెలలు అవుతున్నప్పటికి,వడ్లు అమ్ముకున్న కాంగ్రెస్ నాయకులు కమిషన్ తీసుకుని పత్తా లేకుండా పోయారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో 28 వేల 500 మంది రైతులకు 29 కోట్ల 50 లక్షల రూపాయల సన్న వడ్ల బోనస్ డబ్బులు బాకీ ఉన్నారన్నారు.యూరియా గురించి సమీక్షించే నాథుడే లేదని,దున్నపోతు మీద వర్షం పడినట్టు గెలిచిన ఎమ్మెల్యే,జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించే మంత్రులు,ముఖ్యమంత్రి ఒక్కరు కూడా రైతుల పక్షాన ఆలోచించే పరిస్థితి లేదన్నారు.బాలు నాయక్ గిరిజన బిడ్డ పర్వతగిరి మండలం తండాలో తన మూడెకరాల పంటను తీసేసుకునే దుస్తితికి వచ్చిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు,మంత్రులు, సిగ్గుపడాలని విమర్శించారు.రాష్ట్రంలో రైతులకు 1266 కోట్ల రూపాయలు బాకీ ఉన్నారని ఉమ్మడి వరంగల్ జిల్లాలో 258 కోట్ల రూపాయలు బాకీ ఉన్నారని,ప్రస్తుతం వరంగల్ జిల్లాలో 66 కోట్ల రూపాయలు బాకీ ఉన్నారని తెలుపుతూ, బాకీ వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందాన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న,మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి,క్లస్టర్ బాధ్యులు,మండల నాయకులు మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# నగరంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **దోమల నియంత్రణకు రెగ్యులర్ గా ఫాగింగ్ చేయాలి.**

**గోదావరిఖని, ప్రజాస్వరం**

రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్. నగరంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరు పై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, చెత్త సేకరణ సరైన షెడ్యూల్ ప్రకారం జరగాలని అన్నారు. దోమల నియంత్రణ కోసం ప్రతి రోజు రామగుండం నగరంలో ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో ఎక్కువ సార్లు ఫాగింగ్ చేయాలని అన్నారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో అవసరమైన చోట రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు అనంతరం రాజ్యలక్ష్మి కాలనీలోని హాస్టల్స్ ను, ఓల్డ్ పంప్ హౌస్ రోడ్ ఏరియా లను పరిశీలించిన కలెక్టర్ వరదల వల్ల ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని అన్నారు. అనంతరం కలెక్టర్ 5 ఇంక్లైన్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి, ఫార్మసీ, పరిశీలించి ఫీవర్ కేసులకు శాంపిల్స్ రోజు ఎన్ని సేకరిస్తున్నారని, టీబి సర్వే ఎలా జరుగుతుంది, తదితర వాటిపై ఆరా తీశారు. జ్వరంతో బాధపడే వారికి అవసరమైన సీజనల్ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఈఈ మున్సిపల్ రామన్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరం కూలిందంటూ బురద రాజకీయాలు సిగ్గుచేటు

- **ఎల్లంపల్లి సీఎం పర్యటనపై బీఆర్ఎస్ నేత హరీష్ రెడ్డి విమర్శలు**

**గోదావరిఖని, ప్రజాస్వరం :**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు పర్యటన వెనుక దుర్దేశమైన కుట్ర దాగి ఉందని రామగుండం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మార్కండేయ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల తదితర జిల్లాల్లో వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు, ముఖ్యమంత్రి వీరి సమస్యలను పరిష్కరించకుండా ఎల్లంపల్లికి రావడం వెనుక ఉద్దేశపూర్వక రాజకీయ కుట్ర ఉందని వారు ఆరోపించారు. వరద బాధితులను పరామర్శించాల్సిన ముఖ్యమంత్రి, ఇక్కడికి వచ్చి గోదావరికి హారతి పెట్టి, మాజీ సీఎం కేసీఆర్, హరీష్‌రావుపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఇది బురద రాజకీయాలకు తార్కాణం" అని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో గోదావరి సజీవనది ఉండేదని.. ఇప్పుడు ఓ ఎడారిలా తయారిందని ఆవేదన వ్యక్తం చేశారుమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎల్లంపల్లి ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. గోదావరి 365 రోజులు నీటితో నిండిపోయిందని..కానీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో నది ఎడారిలా మారి, రైతులు నీటి కోసం అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ 40 శాతం మాత్రమే అమలు జరిగిందని.. రైతు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో భూగర్భజలాలు పెరిగి మూడు పంటలు పండించే స్థితి ఏర్పడిందని.. రైతుల అకౌంట్లలో సమయానికి డబ్బులు జమ అయ్యేవని అన్నారు. కానీ ఇప్పుడు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యల దారిలో నెట్టబడుతున్నారనీ అన్నారు. "కాలేశ్వరం కూలిపోతుంది, మరమ్మత్తులు చేయలేమని ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటని.. గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు తరలిస్తానని ఆయన చెప్పడం తెలంగాణను మోసం చేయడమే అని అన్నారు. సీఎం పదవిలో ఉండి చిల్లర భాష వాడటం తగదని. కేసీఆర్ గురించి తక్కువగా మాట్లాడితే ఊరుకోబోము" అని హెచ్చరించారు. కాలేశ్వరం వ్యయం 85 వేల కోట్లు మాత్రమే. లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు అజ్ఞానంనకు నిదర్శనం అని అన్నారు. వరదలు, రైతుల ఆత్మహత్యలు, గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై సమీక్ష చేయకుండా కేసీఆర్‌ను తిట్టడమే ఆయన పని అయింది" అని తెలిపారు.కాంగ్రెస్ నాయకులకు హెలికాప్టర్ పిచ్చి పట్టిందని.. తుమ్మీనా దగ్గిన హెలికాప్టర్లలో తిరుగుతూ.. ప్రారంభోత్సవాలకు తిరగడమే పనిగా పెట్టుకున్నారు.వరద బాధితులను పరామర్శించిన దాఖలాలు లేవు. రైతుల సమస్యలు, ప్రజల కష్టాలు వారికి కనబడవు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాలేశ్వరం పై అవాకులు చేవా కులు మానుకోవాలని.. రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో రైతాంగం కాంగ్రెస్‌కు తగిన పాఠం చెప్పడానికి సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. కాలేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులు చేసి సాగునీరు-తాగునీరు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి, రైతుల సంక్షేమాన్ని పునరుద్ధరించాలి అని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర ప్రవర్తనను మానుకొని, ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం తధ్యమని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, కోఆప్షన్ మెంబర్ తస్లీమ్ భాను జహీద్ పాషా, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బి ఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, పరుశ స్వాతి, మేకల రామస్వామి, బొట్ల పోషం, అల్లి గణేష్, పొన్నం రాజయ్య, కొండ సురేష్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, ములుగురి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# కమ్ బ్యాక్ ఎంట్రీకి కంగనారనౌత్ ప్లాన్..?

ఓ వైపు సినిమాలు, మరోవైపు పాలిటిక్స్.. ఇలా ప్లాట్‌ఫాం ఏదైనా తనదైన బోల్డ్ కామెంట్స్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటుంది బాలీవుడ్ భామ కంగనరనౌత్. చివరగా ఎమర్జెన్సీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన ఈ బ్యూటీ గ్లామరస్ రోల్స్ చేయక చాలా కాలమే అవుతుంది. అయితే ఈ బ్యూటీ మళ్లీ తనలోకి గ్లామర్ యాంగిల్‌ను చూపించేందుకు రెడీ అవుతుందన్న వార్త ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

బీటౌన్ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్న తాజా కథనాల ప్రకారం కంగనారనౌత్ డైరెక్టర్లు వికాస్ బహల్, ఆనంద్ ఎల్ రాయ్‌తో మరోసారి కలిసి చేయబోతుందట. కంగనారనౌత్ ఈ సారి హిట్ ప్రాజెక్టుల సీక్వెల్స్‌తో ట్రాక్‌పైకి వచ్చేలా క్వీన్ 2, తను వెడ్స్ మను 3 సినిమాలను సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు ప్లాన్ చేస్తుందని తాజాగా ఓ వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది.

కంగనా ఈ ఏడాది నవంబర్ నుంచి క్వీన్ సీక్వెల్ షురూ చేయనుందని సమాచారం. వికాస్ బాల్ ఇప్పటికే క్వీన్ సీక్వెల్ రెడీ చేశాడని.. ప్రస్తుతం యూకేలో లొకేషన్ల వేటలో ఉన్నాడని బాలీవుడ్ సర్కిల్ సమాచారం. సీక్వెల్ మొదటి పార్ట్ లాగే ఇండియాతోపాటు ఓవర్సీస్ బ్యాక్‌డ్రాప్‌లో కొనసాగనుందని తెలుస్తోంది. ఇక క్వీన్ 2 పూర్తి చేసిన తర్వాత తను వెడ్స్ మను 3ను సెట్స్‌పైకి తీసుకెళ్లాలని ఫిక్స్ అవగా.. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ కూడా పూర్తయినట్టు ఇన్ సైడ్ టాక్. తేరే ఇష్క్ మే తర్వాత ఆనంద్ ఎల్ రాయ్ చేయబోయే ప్రాజెక్ట్ ఇదేనని బీటౌన్ సర్కిల్ సమాచారం. మొత్తానికి ఓ వైపు ఎంపీగా రాజకీయాల్లో బిజీగా ఉన్న కంగనారనౌత్.. ఇక సీక్వెల్స్‌తో మళ్లీ ఫాంలోకి రావాలని గట్టిగానే ప్రయత్నిస్తున్నట్టు తాజా కథనాలు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి.

# రికార్డులు తిరగరాస్తున్న పవన్ కల్యాణ్ 'OG'..



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఓజీ చిత్రం రికార్డులు తిరగరాస్తోంది. ఈ మూవీకి అత్యంత వేగంగా ఐదు లక్షల డాలర్ల (సుమారు రూ. 4.15 కోట్లు)కు పైగా ప్రీమియర్స్ ప్రీ సేల్స్ జరిగినట్లు మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. దీనికి 'క్షణక్షణమొక తల తెగి పడెలే' అనే క్యాప్షన్ ఇచ్చారు. కాగా, ఈ మూవీ సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు కాబోతోంది. డీవీవీ దానయ్య ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాను యంగ్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తున్నారు. పవన్ సరసన ప్రియాంక మోహన్ నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటిస్తుండగా.. అర్జున్ దాస్, శ్రీయా రెడ్డి, నారా రోహిత్‌కు కాబోయే భార్య సిరి లేళ్ల కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ప్రకారం ఈ చిత్రానికి మొత్తం రూ.200 కోట్ల వరకు బిజినెస్ జరగనున్నట్లు తెలుస్తోంది. హిట్ టాక్ వస్తే వారం రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ కావడం పక్కా అంటున్నారు. ఈ దెబ్బతో పవన్ కల్యాణ్ తొలిసారి రూ.200 కోట్ల క్లబ్‌లో అడుగుపెట్టడం ఖాయమని ఫ్యాన్స్ కాలర్ ఎగరేస్తున్నారు.

# అతనితో నాకు పెళ్లి అయింది..



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రీదేవి కూతురిగా జాన్వీ కపూర్ ఇండస్ట్రీకి వచ్చి స్టార్ బ్యూటీగా మారింది. ప్రస్తుతం వరుస సినిమాల్లో నటిస్తూ తెలుగు, హిందీ ఇండస్ట్రీల్లో దూసుకుపోతుంది. ఈ అమ్మడు ఇటీవల 'పరం సుందరి' చిత్రంతో ప్రేక్షకులను అలరిస్తోంది. త్వరలో 'పెద్ది' సినిమాతో రాబోతుంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి.ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జాన్వీ కపూర్ షాకింగ్ కామెంట్స్ చేసింది. ''నేను గతంలో చాలా సార్లు పెళ్లి అయిందని అబద్ధాలు చెప్పాను. వేరే దేశాల్లో ఉన్నప్పుడు అలాంటివి చెప్పేదాన్ని.

ఎందుకంటే.. నేను అమెరికాలో చాలామంది వెయిటర్లు రెస్టారెంట్ల లో వాళ్ల నెంబర్లు నాకు ఇచ్చేవాళ్లు. నేను ఏం ఆర్డర్ ఇవ్వకముందే.. నేను కూర్చున్న టేబుల్ వద్దకు ఫుడ్ తీసుకొచ్చి పెట్టేవాళ్లు. అలా ఒక్కసారి కాదు.. చాలాసార్లు అలాగే చేయడంతో ఏం చేయాలో అర్థం కాక నా స్నేహితుడు ఓరీతో నాకు పెళ్లి అయిందని అబద్ధం చెప్పాను. దీంతో వాళ్లంతా నన్ను పట్టించుకోవడం మానేశారు. ఆ రోజులను ఎప్పటికీ మర్చిపోలేను'' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం జాన్వీ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు షాక్ అవుతున్నారు. కాగా.. ఈ అమ్మడు గత కొద్ది కాలంగా మహారాష్ట్ర మాజీ సీఎం మనువడు శిఖర్ పహారియాతో ప్రేమలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈక్రమంలోనే వీరిద్దరు చెట్టాపట్టాలేసు కుని తిరుగుతుండటంతో పెళ్లి వార్తలు జోరందుకున్నాయి. కానీ వాటిని వీరిద్దరు పట్టించుకోవడం మానేశారు.



# సినిమా పోస్టర్లలో హీరోయిన్ ఫొటో ఎందుకు పెట్టరు?..

స్టార్ నటి జ్యోతిక సౌత్‌పై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది. సౌత్ ఇండస్ట్రీ సినిమా పోస్టర్‌లలో హీరోలే ఉంటారు కానీ హీరోయిన్‌లు కనిపించరని తెలిపింది. ఒక సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా జ్యోతిక ఈ వ్యాఖ్యలు చేసింది. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్, మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి తమ సినిమాలకు సంబంధించిన పోస్టర్లలో తన ఫోటోను ఉంచారని, కానీ దక్షిణాదిలో మాత్రం హీరోయిన్‌ల ఫోటోలను పోస్టర్లపై పెట్టడానికి ఆసక్తి చూపరని జ్యోతిక అన్నారు.

తాను నటించిన 'శైతాన్' హిందీ సినిమా పోస్టర్‌ను అజయ్ దేవగన్ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని, అలాగే మలయాళంలో మమ్ముట్టితో నటించిన 'కాథల్‌ది కోర్' సినిమా పోస్టర్‌ను కూడా మమ్ముట్టి తన సోషల్ మీడియాలో పంచుకున్నారని జ్యోతిక గుర్తు చేశారు. కానీ దక్షిణాదిలో ఎంతోమంది స్టార్ హీరోలతో తాను పనిచేశానని కానీ ఏ ఒక్కరూ కూడా తమ సోషల్ మీడియాలో హీరోయిన్ల ఫోటోలను పోస్ట్ చేయడానికి ఆసక్తి చూపలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జ్యోతిక చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరోవైపు జ్యోతిక చేసిన వ్యాఖ్యలు దక్షిణాదిలో హీరోయిన్‌లకు లభించే ప్రాధాన్యతపై ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

## హీరోగా లోకేశ్ కనగరాజ్ డెబ్యూ..


# హీరోయిన్‌గా కూలీ భామ..!

కూలీ సినిమాతో ప్రేక్షకుల్లో సూపర్ క్రేజ్ కొట్టేసింది కన్నడ భామ రచితా రామ్. ఈ చిత్రంలో రచితారామ్ నెగెటివ్ షేడ్స్ ఉన్నపాత్రలో ఇరగదీసి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. రచితారామ్ తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని నటి అయినా.. ఈ భామకు టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చింది మాత్రం కూలీ సినిమానే అని చెప్పక తప్పదు. లోకేశ్ కనగరాజ్ కూలీకి ముందు.. తర్వాత అన్నట్టుగా రచితా రామ్ పాత్రను డిజైన్ చేశాడనంలో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పడొక ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్న సినిమాలో రచితా రామ్‌నే హీరోయిన్‌గా తీసుకుంటున్నారట. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాలో లోకేశ్ కనగరాజ్ హీరోగా వినోదాన్ని అందించబోతుండగా..ఈ మూవీలో లోకేశ్ కనగరాజ్ రచితారామ్‌తో రొమాన్స్ చేయనున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో వైరల్ అవుతోంది. ధనుష్‌తో కెప్టెన్ మిల్లర్, కీర్తిసురేశ్‌తో సాని కాయిధమ్ సినిమాలను డైరెక్ట్ చేశాడు అరుణ్ మథేశ్వరన్.

లోకేశ్ కనగరాజ్‌తో తీయబోయే తాజా ప్రాజెక్ట్ త్వరలోనే షురూ కానుందని సమాచారం. తన డెబ్యూ సినిమా పూర్తయిన వెంటనే లోకేశ్ కనగరాజ్ కమల్ హాసన్, రజినీకాంత్ మల్టీ స్టారర్‌పై ఫోకస్ పెట్టనున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. డైరెక్టర్‌గా సూపర్ ఫాంలో ఉన్న లోకేశ్ కనగరాజ్ మరి హీరోగా ఎలాంటి బ్రేక్ అందుకుంటాడనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999